టీడీపీ హామీలను నమ్మే పరిస్థితి లేదు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు టీఎస్.దీపిక, శాంతమ్మ, జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్



దీపికకు హారతులిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

- ప్రజలెవరూ వారిని విశ్వసించడం లేదు
- జగనన్నను మరోసారి ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే.ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

హిందూపురం: రాష్ట్రంలో కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ అన్నారు. గురువారం ఉదయం 1, 3, 4, 6, 21 వార్డుల్లో, సాయంత్రం 5, 7, 29, 31, 32 వార్డుల్లో వారు పార్టీ శ్రేణులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ప్రతి వార్డులోనూ వారికి స్థానికులు ఘనస్వాగతం పలుకుతూ హారతులిచ్చారు. పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. పేదలకు – పెత్తందారులకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, పేదల పక్షాన జగనన్న.. పెత్తందారుల పక్షాన చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ ఎవరు మన క్షేమాన్ని కోరుకునేవారో మీరే నిర్ణయించాలన్నారు. టీడీపీ చెప్పే హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. హిందూపురంలో సైతం వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి 'పురం' అభివృద్ధికి పునాదులు వేద్దామన్నారు.

తలుపుతట్టి పింఛన్ ఇవ్వాలంటే జగనన్న రావాలి

అవ్వతాతలు, వితంతులు, వికలాంగులకు 1వ తేదీన సూర్యుడు ఉదయించక ముందే ఇంటి తలుపు తట్టి పింఛన్ అందాలంటే వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. వైఎస్‌ఆర్ చేయూత, ఆసరా, చేనేత కార్మికులకు ప్రతి ఏటా రూ.24 వేల అందించాలన్న జగనన్నతోనే సాధ్యమన్నారు. 2019 ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించి 99 శాతం హామీలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తే నవరత్నాలతో పాటు తాజాగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారన్నారు. టీడీపీ మేనిఫెస్టోలా అరచేతిలో వైకుంఠం చూపించే రకం కాదన్నారు. 2014లో ఇలాగే చంద్రబాబు 600 హామీలిచ్చి గెలిచిన తర్వాత మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనులన్నారు. ఒక్కసారి వైఎస్సార్‌సీపీకి అవకాశం ఇస్తే పురాన్ని అభివృద్ధి చేసి చూపుతామన్నారు.

ప్రజలు మార్పుకోరుకుంటున్నారు

టీడీపీ నాయకులు గెలుపు కోసం ఎన్ని కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టినప్పటికీ ప్రజలు మాత్రం మార్పుకోరుకుంటున్నారన్నారు. 2024 ఈ ఎన్నికల్లో టీడీపీ డబ్బుల మూటలు నమ్ముకుందని ఆరోపించారు. హిందూపురంలో నియోజకవర్గంలో సైతం ఓటమి భయంతో ఓటుకు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు వరకూ పంచేందుకు టీడీపీ సిద్ధమైందన్నారు. ఐదేళ్లకోసారి ఇచ్చే రెండు, మూడు వేల కంటే తమను కంటికి రెప్పలా కాచుకునే నాయకులు తమ వైపు ఉంటారని ప్రజలు తేల్చి చెబుతున్నారన్నారు. డబ్బుకంటే ప్రజలు నియోజకవర్గ అభివృద్ధి కోరుకుంటున్నామని చెబుతున్నారన్నారు. ఎన్నికలు వస్తే బాలయ్య కుటుంబమంతా హిందూపురం ప్రజలపై ప్రేమానురాగాలు పొంగినట్లు వచ్చి ఇంటింటికీ వస్తున్నారన్నారు. ఎన్నికల తర్వాత మళ్లీ వారు తిరిగి చూసే ప్రస్తకే ఉండదన్నారు. బాలకృష్ణ పురాన్ని ఏం అభివృద్ధి చేశారో ఆలోచించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాంరెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున గౌడ్, మారుతీరెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ అహ్మద్, నాసిరా బాను, రోషన్ అలీ, చిన్నమ్మ, రేష్మాబాను, వార్డు నాయకులు మహేష్‌గౌడ్, దాదు, వార్డు ఇన్‌చార్జ్ మల్లికాభాను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించడం బాబు నైజం



ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



ఈర లక్కప్పకు హారతిస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

- వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప
- రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలని అభ్యర్థన

అగళి: గత ఎన్నికల్లో జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల మనస్సులను గెలుచుకున్నారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలను సొమ్ము పెంచి తన నిబద్ధతను చాటుకున్నారు' అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. చంద్రబాబులాగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి వంచించే నైజం జగనన్నది కాదని స్పష్టం చేశారు. వైఎస్ జగన్ చెప్పిందే చేస్తారు... చేసేదే చెప్తారని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ ప్రజలకు సంక్షేమ పథకాలతో చేసిన మేలును దృష్టిలో ఉంచుకుని మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. గురువారం మండలంలోని రామనపల్లి, హెచ్‌డీ హళ్లి, పీ.బ్యాడిగెర, ఎంఎం పాళ్యం, అగళిలో ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మడకశిర వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

హామీలు ఇవ్వడమే.. అమలు లేదు

ప్రజలను మోసగించడం టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప విమర్శించారు. చంద్రబాబు హయాంలో లబ్ధిదారుడు చనిపోతేగాని ఇంకొకరికి కొత్త పింఛన్ ఇవ్వని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏం మంచి చేశాడో అందరికీ తెలుసన్నారు. ఆరు వందలకు పైగా హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. మహిళలను పసుపు, కుంకుమ పేరుతో, రైతులను రుణమాఫీ పేరుతో నట్టేట ముంచిన సంగతి ఇంకా ఎవరూ మర్చిపోలేదన్నారు. ఇప్పుడు మరోసారి తప్పుడు హామీలతో బీజేపీ, జనసేన పార్టీలతో జతకట్టి ప్రజల ముందుకు వచ్చారన్నారు. మేనిఫెస్టోలో వాళ్లిన హామీలు అమలుకు సాధ్యం కావని స్పష్టం చేశారు. ప్రజలను బురిడీ కొట్టించడానికే మరోసారి ప్రయత్నిస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎక్కువ మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే పథకాలు వర్తింపజేస్తారని స్పష్టం చేశారు. ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎంఎం పాళ్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తు, పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, ఎంపీపీ రేణుక, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, గుడిబండ జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి, నిర్మలమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ శివన్న, సర్పంచులు సన్నమ్మ, ముద్దరాజు, శివకుమార్, రామకృష్ణప్ప, సరస్వతి, లక్ష్మమ్మ, కృష్ణప్ప, ఎంపీటీసీ సభ్యులు మంజుల, జయమ్మ, నింగమ్మ, సీనియర్ నాయకులు కామరాజు, నటరాజు, సతీష్, వెంకటస్వామి, సూర్యనారాయణరెడ్డి, సురేష, తిప్పేస్వామి, మధు, శివన్న, హనుమంతరాయప్ప, బోజగౌడ్ల, నాగేష్, లలిత, రంగప్ప, గంట నాగరాజు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు బసవ జయంతి

అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయంలో బసవ జయంతిని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వీరశైవ లింగాయతులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజయవంతం చేయాలని కోరారు.

ఈఓగా నరసింహరాజు బాధ్యతలు

మడకశిర: నియోజకవర్గంలోని సమూహ దేవాలయాల ఈఓగా నరసింహరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జ్ ఈఓ నరసింమమూర్తి నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాలు అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దేవాలయాల ఆదాయాన్ని పెంచడానికి కూడా చర్యలు తీసుకుంటానన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



బాధ్యతలు స్వీకరిస్తున్న నరసింహరాజు

లేపాక్షి: మండలంలో అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 802 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు. గురువారం కంచిసముద్రం కర్ణాటక సరిహద్దు వద్ద నిర్వహించిన తనిఖీల్లో మండలంలోని కల్లూరుకు చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 576 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే తెల్లవారు జామున ఎఫ్ఎస్‌టీ టీమ్ కుర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి మోటర్ సైకిల్‌తో పాటు 226 ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు చెప్పారు.

రొళ్ల: మండల పరిధిలోని కె.బ్యాడిగెర గ్రామ పొలిమేరలో ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో మిడిగేశి హోబళి ఐయ్యనహళ్లి చెందిన రామాంజినప్ప వద్ద నుంచి కర్ణాటక చెందిన 10 మద్యం ప్యాకెట్లు, 10 కింగ్‌ఫిషర్ బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. అతనిపై కేసు నమోదు చేశామన్నారు. త్వరలోనే మడకశిర కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థులు



నేహా



మూర్తి



గంగోత్రి

పావగడ: పట్టణంలోని గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులు పది పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. గురుకుల పాఠశాలకు చెందిన నేహా 625 మార్కులకు 614 మార్కులు సాధించి తాలూకా టాపర్‌గా నిలిచింది. అలాగే మూర్తి 613 , ఆదర్శ పాఠశాల విద్యార్థిని గంగోత్రి 613 మార్కులు సాధించారు. వారు మంచి మార్కులు సాధించడంపై బీఈఓ ఇంద్రాణమ్మ, గురుకుల పాఠశాల నిర్వాహకుడు ఎస్‌సీ నాగభూషణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు హర్షం తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



అమరాపురం మండలం కెంకెలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీపీ ఈరన్న



అమరాపురం మండలం కనకనపల్లిలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన శివరాజ్

అమరాపురం: మండలంలోని కెంకెర, కనకనపల్లి గ్రామాల్లో గురువారం టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. కెంకెర గ్రామంలో ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో టీడీపీ నుంచి శివరాజు, శ్రీరామప్ప కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నుంచి నరసింహప్ప ఆ పార్టీలను వీడి ఎంపీపీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మండలంలోని కనకనపల్లి గ్రామంలో శివరాజు కుటుంబ సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉమేష్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కెంచప్ప, సర్పంచ్ గిరిజమ్మ, ఉప సర్పంచ్ జగదీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, ఉమేష్, రవి కుమార్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: చిలమత్తూరు మండలంలో కొందరు టీడీపీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అభాసుపాలవుతున్నారు. బాలకృష్ణ దగ్గర మంచి మార్కులు కొట్టేయాలన్న సంతోషం కనీసం కొన్ని గంటలు కూడా లేకుండా చేసుకుంటుండటంతో ప్రజల వద్ద నవ్వులపాలవుతున్నారు. మండలంలో ఇటీవలే శెట్టిపల్లి పంచాయతీలోని కమ్మయ్యగారిపల్లిలో పలువురు వైఎస్సార్సీపీ మద్దతుదారులకు టీడీపీ కండువాలు వేసి ఫొటోలు దిగారు. 24 గంటలు గడవక మునుపే టీడీపీ కండువాలు కప్పుకున్న వారు వైఎస్సార్‌సీపీలో చేరిపోయారు.

గుడిబండ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై జగనన్న అంటే నమ్మకంతో వైఎస్సార్‌సీపీ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని సింగేపల్లి, మండలపల్లి, బైరేపల్లి, కెజిఎస్ పాళ్యం గ్రామానికి చెందిన దాదాపు 35 కుటుంబాలు గురువారం వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరారు. వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. రాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి చేసే నాయకుడిని మనం అందరం మళ్లీ ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్, ఎంపీటీసీ సభ్యుడు పాతలింగప్ప, రామచంద్రప్ప, రమేష్ నాయకులు నాగరాజు, తిప్పేస్వామి, శివరాజు, రాయుడు, హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరులో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న మైనార్టీలు



గుడిబండ: పార్టీలోకి చేరిన వారితో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, సర్పంచ్ కరుణాకర్

ప్రలోభాలకు తెరతీసిన టీడీపీ

- ఓటుకు రూ.2 వేలు పంచుతున్న వైనం
- కూపన్ల కోసం నేతల మధ్య గొడవ !



చిలమత్తూరు: నగదు పంపిణీలో తెలుగు తమ్ముళ్లు కొత్త పంథా ఎంచుకొన్నారు. నాయకుల చేతికి నేరుగా డబ్బు ఇవ్వకుండా తొలుత కూపన్లు ఇచ్చి నగదు ఉంచిన వ్యక్తులకు ఆ కూపన్లు చేరిస్తే డబ్బు నేతల చేతులకు వెళుతున్నాయి. అయితే ఈ కూపన్ల పంపిణీ గురువారం మాజీ మండల కన్వీనర్ రంగారెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జరినట్లు తెలిసింది. ఒక్కో కూపన్‌కు రెండు వేలు నగదు ఇస్తుండగా, ఓటర్లు ఎంతమంది ఉంటే అన్ని కూపన్లు నాయకులకు ఇస్తున్నారంట. కాగా గురువారం టీడీపీ నేతలకు కూపన్లు పంపిణీ చేసే సమయంలో తమ్ముళ్లు కూపన్ల కోసం కక్కుర్తి పడుతూ గొడవపడ్డారని ఆ పార్టీ వాళ్లే చెబుతున్నారు. తమకు కూపన్లు తక్కువ ఇచ్చారని కొందరు , ఎక్కువ ఇవ్వాలని మరికొందరు నేతలు డిమాండ్ చేయడంతో అక్కడ గందరగోళం నెలకొంది. టీడీపీ ప్రలోభ పర్వానికి తెరతీసి ఓటుకు రూ.2 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారని చెబుతున్నారు. గురువారం రాత్రి చిలమత్తూరు మండలంలో ఓటర్లకు దాదాపు పంచిపెట్టారని అంటున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



అలంకరణలో షిర్డీ సాయిబాబా

పావగడ: పట్టణంలోని పెనుగొండ రోడ్డులో ఉన్న నంజుండప్ప లే అవుట్‌లోని షిర్డి సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త ఎం హనుమంతరాయప్ప, జయమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాహనం తనిఖీ



ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

హిందూపురం అర్బన్: హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు వద్ద పోలీసులు గురువారం వాహనాలు తనిఖీ చేశారు. ఇందులో భాగంగానే అటుగా వచ్చిన హిందూపురం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి టీఎస్ దీపిక వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనంలో ఏమీ లేకపోవడంతో పంపించి వేశారు.



దొడ్డేరి పంచాయతీలో ప్రచారంలో పాల్గొన్న తాలూకా అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు



మడకశిర: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి



గుడిబండ: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మహిళా కార్యకర్తలు



మొరసలపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయం

సోమందేపల్లి(?): వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లోనూ గురువారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక, మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తేనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని వివరించారు.



లేపాక్షి మండలం శిరివరంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హరేసముద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



అమరాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మహిళా కార్యకర్తలు

పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన

పావగడ: పదో తరగతి పరీక్షల్లో 17 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారన్న ఆగ్రహంతో విద్యార్థుల తల్లితండ్రులు సంబంధిత పాఠశాల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిన సంఘటన గురువారం జరిగింది. తాలూకాలోని మంగళవాడ గ్రామం తిరుమల రాఘవేంద్ర ఉన్నత పాఠశాలకు చెందిన 56 మంది పదో తరగతి విద్యార్థుల్లో 17 మంది ఫెయిల్ అయ్యారు. దీంతో ఆగ్రహానికి గురైన విద్యార్థుల తల్లితండ్రులు సంబంధిత పాఠశాలను ముట్టడించి ఆందోళన నిర్వహించారు. బెట్టద తిమ్మప్ప, లోకేష్, కాంతరాజు, తిమ్మరాయప్ప, హనుమంతరాయప్ప మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతతోనే విద్యార్థులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుని పాఠశాలను మూసి వేయాలని డిమాండ్ చేశారు.



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు

నేడు కుంచిటి వక్కలిగల ఆత్మీయ సమావేశం

మడకశిర: పట్టణంలోని బేగార్లపల్లి క్రాస్‌లో ఉన్న కుంచిటి వక్కలిగల భవన్ ఆవరణలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌సీపీ కుంచిటి వక్కలగల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎన్నికల పరిశీలకులు పోకల అశోక్ కుమార్, ప్రసాద్‌రెడ్డి, కుల పెద్దలు తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి

మడకశిర: మడకశిరలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప గెలుపు ఖాయమని వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్ తెలిపారు. ఆయన గురువారం మడకశిరలో వైఎస్సార్‌సీపీ ప్రముఖులు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులకు సూచనలు, సలహాలు అందించారు. పోలింగ్ రోజు నాయకులు, కార్యకర్తలు బాగా పని చేయాలన్నారు. చురుగ్గా పని చేసే వారిని ఏజెంట్లుగా నియమించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారన్నారు. మరోసారి వైఎస్ జగన్‌ను సీఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి తద్వారా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.